ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదోని డీఎస్పీ శివనారాయస్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ యువకులు ద్విచక్రవాహనాలను ఇష్టానుసారంగా రైడ్ చేయరాదని సూచించారు. ఆదివారం రాత్రి పట్టణ ప్రధాన రహదారులపై పోలీసు పికెట్లు నిర్వహిస్తామన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఇళ్లలోనే ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి శనివారం సూచించారు. రాత్రి 10గంటల తర్వాత గుంపులుగా ఉండొద్దని, డీజేలు పెట్టుకొని నృత్యాలు చేయరాదని హెచ్చరించారు.

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని మండగిరి వార్డులో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే కుమారుడు జయమనోజ్‌రెడ్డి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు పెద్దలు మల్లయ్య, టెలిఫోన్ చంద్ర, మధుబాబు, వెంకటేశులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 8008573822

మే ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: ఆదోని పట్టణంలోని శంకర్‌నగర్‌లో మురుగుకాలువపై నిర్మించిన సీసీ స్లాబ్‌లు దెబ్బతిని రంధ్రాలు ఏర్పడ్డాయి. దీంతో స్థానికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. చర్యలు తీసుకోవాలి.
– రాము, ఆదోని

సమాధానం: కాలనీలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తాం.
– రఘునాథ్‌రెడ్డి, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

- న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

సమస్య : మద్దికెరలో కెనరా బ్యాంకు నుంచి బస్టాండుకు వెళ్లే ప్రధాన రహదారిపై మురుగు నిలుస్తోంది. ఇళ్ల నుంచి వచ్చే నీరు నేరుగా రహదారిపై ఆగుతోంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. **–రవి, మద్దికెర**

సమాధానం : రహదారిని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. నీరు నిల్వ ఉండకుండా మరమ్మతులు చేయిస్తాం.
–మద్దిలేటిస్వామి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, మద్దికెర

- న్యూస్‌టుడే, మద్దికెర

సమస్య : బైలుప్పల నుంచి బనవనూరు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. ఆ మార్గం నుంచి ప్రయాణించేందుకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారితో పాటు వంతెన నిర్మాణం చేపట్టాలి.
–హనుమంతరెడ్డి, రసూల్ గ్రామస్థుడు

సమాధానం: ఈ రహదారి మరమ్మతులకు, వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.
–యమునప్ప, పీఆర్‌ఏఈ అధికారి ఆస్పరి

- న్యూస్‌టుడే, ఆస్పరి

సాగులో ఉన్నా.. మరొకరికి పట్టా ఇచ్చారు

తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న పులికొండ

మద్దికెర, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా 1.94 ఎకరాలను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. అయితే భూమిని మా గ్రామానికి చెందిన అధికార పార్టీ వ్యక్తికి అప్పనంగా పట్టా ఇచ్చారంటూ కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని బురుజుల ఎస్సీ కాలనీకి చెందిన పులికొండ ఆవేదన వ్యక్తం చేశారు. మద్దికెర తహసీల్దారు కార్యాలయం వద్ద ఆయన శనివారం మాట్లాడుతూ.. సర్వే నంబరు 1.94 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్నా అధికార బలంతో ఎసైన్డ్ కమిటీ ద్వారా అక్రమంగా పట్టా పొందారని వాపోయారు. రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకుని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాని కోరారు. అనంతరం ఆయన తహసీల్దారు నాగభూషణానికి వినతిపత్రం అందజేశారు.

ఇంకెన్నాళ్లో.. తాగునీటి కష్టాలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ గ్రామానికి ఆనుకొని ఉన్న హంద్రీనీవా జలాశయం ప్రవాహిస్తోంది. కానీ వారికి దాహం మాత్రం తీరడం లేదు. తాగునీరు కావటంలే అవస్థలు తప్పటంలేదు. ఉదయం, సాయంత్రం వేళ తోపుడు బండ్లపై బిందెలతో ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల వద్ద ఉన్న బోర్ల వద్దకు పరుగులు తీయాల్సిందే. వారు దయ తలిచి నీరు వదిలితే దాహం తీరుతుంది. లేదంటే ఆ రోజు తాగునీటి కోసం అవస్థలు పడాల్సిందే. పత్తికొండ మండల పరిధిలోని కొత్తపల్లిలో నిత్యం ఎదుర్కొనే సమస్య. ఏడాది పొడవునా తాగునీటి కోసం పాట్లు పడుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 1000కి పైగా జనాభా నివసిస్తున్నారు. గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.10.58 లక్షల వ్యయంతో ఇంటింటికీ కుళాయి, రూ.42 లక్షల వ్యయంతో ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ చేపట్ట లేదు. రెండు మూడుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పథకం అమలుకు అవసరమైన బోరును సైతం వేసినా నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతానికి జల్‌జీవన్ పథకం ద్వారా హంద్రీనీవా జలాశయం దిగువన ఉన్న ఫిల్టర్‌బెడ్ నుంచి పైపులు వేసిన కుళాయిల్లో సక్రమంగా నీరు రావటంలేదు. గ్రామంలో శాశ్వతంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తోపుడు బండ్లపై బిందెలను తీసుకెళ్తున్న గ్రామస్థులు

ఒక్కరోజు రాకపోవడంతో.. - గిడ్డయ్య, కొత్తపల్లి

సుమారు ఎనిమిది నెలల కిత్రం గ్రామంలో కొన్ని చోట్ల ఇంటింటికి కుళాయి వేసినా ఒక్క రోజూ నీరు రాలేదు. దీంతో ఏళ్ల తరబడి ఉన్న తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం కనిపించడంలేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని పథకం అమలుకు చర్యలు చేపట్టాలి. సమీపంలోనే జలాశయం ఉండటంతో దుస్తులు ఉతకటం, చేపల పెంపకం వల్ల వాటికి ఆహారంగా వినియోగించే వ్యర్థ పదార్థాల వల్ల నీరు కలుషితమవుతోంది. దీనిని నిర్మూలించాలి.

ట్యాంకు నిర్మాణం చేపట్టాలి - విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ

జల్‌జీవన్ మిషన్ పథకం అమలుకు గ్రామ శివారులో బోరు వేశాం. నీరు సమృద్ధిగా పడింది. ఇప్పటికే ఇంటింటి వద్ద కుళాయిలు ఏర్పాటు చేశాం. జలాశయం నుంచి ట్యాంకుకు మోటారు ద్వారా నింపేందుకు చేసిన ఏర్పాట్లకు గ్రామస్థుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్యాంకు నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఎవ్వరూ ముందుకు రావటంలేదు. స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి తాత్కాలికంగా మోటారు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

క్రీడాకారులు లేక మైదానం వెలవెల

ఆలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం

ఆలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినా ఆడుదాం ఆంధ్రా పోటీలకు క్రీడాకారులు లేక మైదానాలు వెలవెలబోతున్నాయి. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభించారు. ప్రతి సచివాలయం పరిధిలో పోటీలు నిర్వహిస్తుండటంతో క్రీడాకారులు ఆసక్తి చూపడం లేదు. సచివాలయ పరిధిలో జనవరి 9 వరకు పోటీలు నిర్వహించాల్సి ఉంది. అయితే పోటీలు ప్రారంభమై 5 రోజులు గడిచిన క్రీడాకారులు రావడం లేదు. ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నారు. శనివారం క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలకు క్రీడాకారులు రాకపోవడంతో మైదానం బోసిపోయి కనిపించింది. క్రికెట్‌లో ఇప్పటి వరకు కేవలం 4 జట్లు మాత్రమే పాల్గొనడం గమనార్హం. ఖోఖో, కబడ్డీ వంటి పోటీల్లో పరిస్థితి దారుణం. పోటీల ప్రారంభం సమయంలోనూ క్రీడాకారులు ఎవ్వరూ రాకపోవడంతో సచివాలయ ఉద్యోగులే బలవంతంగా క్రీడాకారులను పిలిచి ఆడించే దుస్థితి నెలకొంది.

ఆలూరు: సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

హొళగుంద: హెబ్బటంలో సచివాలయ అధికారి ముస్కాన్‌కు వినతిపత్రం ఇస్తూ..

ఆదోని: పట్టణంలో ర్యాలీగా వెళ్తూ..

సీఎం తీరుపై అంగన్‌వాడీల కన్నెర్ర

ఆస్పరి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ..

ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించాలని కొన్ని రోజులుగా సమ్మె చేస్తుంటే సీఎం జగన్ స్పందించకపోవడం దారుణమని అంగన్‌వాడీ కార్యకర్తలు కన్నెర్ర చేశారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో శనివారం పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. సమ్మెకు ఏఐటీయూసీ, సీపీఎం, తెదేపా, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ తదితర సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.
-న్యూస్‌టుడే, బృందం

జనవరి 2న ముగ్గుల పోటీలు: ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో జనవరి 2న సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనాథ్‌గుప్త, డా.గోపినాథ్ శనివారం తెలిపారు. ఆవోపా సంఘం, లాయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించి బహుమతులు అందజేస్తారన్నారు. వివరాలకు 9849478178 నంబరును సంప్రదించాలన్నారు.

మాట్లాడుతున్న న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

ప్రజల ఆస్తులకు రక్షణ కరవు: పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భూ హక్కుల చట్టం ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తోందని పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎన్.కృష్ణయ్య విమర్శించారు. న్యాయవాదుల సంఘం సమావేశ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ హక్కుల చట్టం రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు రంగస్వామి, దామోదర్ ఆచారి, మహేశ్, ఎల్లారెడ్డి, సత్యనారాయణ, చంద్రశేఖర్ నాయుడు, వై.రాయుడు, పంపాపతి, మల్లికార్జున పాల్గొన్నారు.

జనవరి 20న వాల్మీకి యువ గర్జన : పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి 20న కర్నూలులో జరిగే వాల్మీకి యువ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నిర్వాహక కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షులు రాంపల్లి సూరన్న పిలుపునిచ్చారు. పత్తికొండ వాల్మీకి రామాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం గోడపత్రాలను విడుదల చేశారు. వాల్మీకిలను ఎస్టీలుగా గుర్తించే వరకు పోరాటం ఆగదన్నారు. జగన్ ఇచ్చిన హామీలను విస్మరించారని ధ్వజమెత్తారు. వాల్మీకి యువత సంఘం అధ్యక్షుడు ఆర్.మునినాయుడు, నాయకులు సోమశేఖర్, బీటీ గోవిందు, తిరుపాల్‌నాయుడు, రాళ్లరాజు, పెద్దవీరన్న, హనుమంతు, కె.సుధాకర్, కిట్టు, మునెప్ప, వెంకటరాముడు, కేశవనాయుడు, పాండు పాల్గొన్నారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న వాల్మీకి యువసేన నాయకులు

చిత్రలేఖనంలో ప్రతిభ కనబరచాలి : మండిగిరి(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు చిత్రలేఖనం నేర్చుకొని, ఆ రంగంలో రాణించాలని మండల ఎంఈవో-2 శ్రీనివాసులు అన్నారు. మండగిరి ప్రభుత్వ పాఠశాలలో ఆదోని ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడాతూ.. క్లబ్ వారు అందించిన చిత్రలేఖన పుస్తకాలు, నీటి రంగులను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లికార్జున క్లబ్ అధ్యక్షురాలు శ్రావణి, సభ్యులు శ్రీలత, అబిరూప, మాలతి, కోయల, కీర్తి, లీనా, సౌమ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో ఇన్నర్‌వీల్ సభ్యులు, ఉపాధ్యాయులు

ఇంజినీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి: ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న బదిలీ, ఒప్పంద, ఎన్ఎంఆర్ కార్మికులను క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరన్న, పట్టణ అధ్యక్షుడు తిప్పన్న ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. స్థానిక మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు శనివారం పంప్ హౌస్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత పద్ధతిలోని మున్సిపల్ కార్యాలయం ముందు మస్టర్ విధానాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కర్రెప్ప, సోమన్న నాయకులు అహ్మద్, మూర్తి, ఈరన్న పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మహాసభలను జయప్రదం చేయండి: ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : జనవరి 8, 9, 10 వ తేదీల్లో రాజమండ్రిలో జరగనున్న రైతు సంఘం 18వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీరెడ్డి, బసాపురం గోపాల్ పిలుపునిచ్చారు. స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో శనివారం కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప, యల్లప్ప పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణకు డిమాండ్ : తుగ్గలి, న్యూస్‌టుడే: రామలింగాయపల్లి గ్రామ వైకాపా నాయకులు రంగనాథరెడ్డి, నాగిరెడ్డి ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆ పార్టీ తరపున గత ఎన్నికలలో సర్పంచిగా పోటి చేసిన తిమ్మక్క శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సర్పంచిగా పోటీ చేయించి ఆర్థికంగా దెబ్బతీశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగాయపల్లి, కొత్తపల్లి గుడిసెలు గ్రామాల్లో వైకాపా నాయకులు చేస్తున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం పనిచేస్తున్న తనకు జరుగుతున్న అన్యాయంపై పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి స్పందించాలన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం: ఆలూరు, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే ఎస్ఎఫ్ఐ లక్ష్యమని ఆ సంఘం జిల్లా మాజీ కార్యదర్శి మైన, గోవర్ధన్ పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలూరు బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. యూటీఎఫ్ నాయకులు జంబు లింగయ్యస్వామి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప జెండా ఆవిష్కరించారు. నాయకులు గిరి, ఉమేశ్, బసవ, మహేశ్, త్రిష, జమీల పాల్గొన్నారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదోని ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గౌస్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు నాగరాజు, గణేశ్, శశిధర్, సూరి, రాజు, సమోస్, యశ్వంత్, పవన్ చందు, సన్ని, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించిన నాయకులు

ప్రజల అభ్యున్నతే బీసీవై లక్ష్యం: బురుజుల,(మద్దికెర), న్యూస్‌టుడే : ప్రజల అభ్యున్నతే బీసీవై పార్టీ లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యుడు వెంకటేశ్, జిల్లా సమన్వయ సారథి పక్కీరప్ప, మాజీ సర్పంచి చంద్రకళ పేర్కొన్నారు. మండలంలోని బురుజుల గ్రామంలో శనివారం నిర్వహించిన 'గడప గడపకు బీసీవై పార్టీ' కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైకాపాకు బుద్ధి చెప్పాలన్నారు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధుడి మృతి

ఆదోని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ రైల్వే స్టేషన్‌లో శనివారం వృద్ధుడు మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సాయి సర్వేశ్వర్ తెలిపారు. మృతుడి దగ్గరున్న ఆధార్ కార్డు ఆధారంగా ఆదోని మండలం పెద్ద తుంభళం గ్రామానికి చెందిన బోయ అంజినయ్య(73)గా గుర్తించమన్నారు. మృతుడి బంధువులు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి బ్రహ్మగుండం మార్గంలోని నక్కలతిప్ప సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు శనివారం గాయపడ్డాడు. వెల్దుర్తికి చెందిన రామలింగప్ప నడకకు వెళ్లాడు. బొయినపల్లికి చెందిన ధనుభార్యతో కలిసి వెల్దుర్తి మీదుగా బీచ్‌పల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ద్విచక్రవాహనం ఎదురుగా వస్తున్న రామలింగప్పను ఢీకొంది. ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

కారు, ద్విచక్రవాహనం ఢీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం బైచిగేరి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు, ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

మరో ఘటనలో...

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంఎం రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పవన్ అనే బాలుడికి తలకు గాయాలయ్యాయి. గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆదోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల ఈ రహదారిపై కొత్త రోడ్డు వేశారని.. దీంతో వాహన చోదకులు వేగంగా వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నని వారు ఆరోపించారు. రహదారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆలయంలో చోరీ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని అల్లుగుండు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుడి తాళం పగలగొట్టి ఆలయంలో ఉన్న హుండీని ఎత్తుకెళ్లి సమీపంలోని పొలాలలో పడవేశారు. అయితే హుండీలో దాదాపు రూ.10 వేల నగదు ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయ ధర్మకర్త గాలెన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

హొళగుంద న్యూస్‌టుడే: హొళగుంద మండల కేంద్రంలోని ఎల్ఎల్‌సీ కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని శనివారం ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. స్థానికుల ఇచ్చిన సమాచారం మేరకు ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి వయసు 40 ఏళ్లుగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాటుసారా స్వాధీనం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం ఇస్వీ సమీపంలో ఆదోనికి చెందిన ఉదయ్‌కుమార్‌ను అరెస్టు చేసి, నిందితుడి నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఇస్వీ హెడ్ కానిస్టేబుల్ రామయ్య శనివారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాధిత కుటుంబానికి సంతాపం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శ్రీనివాసులు(65) శనివారం గుండెపోటుతో మృతిచెందినట్లు నంద్యాల న్యాయవాదులు తెలిపారు. ఆయన ఆదోని బార్‌లో 25 ఏళ్లు, నంద్యాల బార్‌లో 5 ఏళ్లు ప్రాక్టీస్ చేశారు. ఆయన మృతిపట్ల ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు అనితాబాయి, ప్రధాన కార్యదర్శి అంజినప్ప, న్యాయవాదులు బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు.

ఆన్‌లైన్ ధరలకే కందులు కొనుగోలు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర సహకార సంఘం ద్వారా నాఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేస్తామని సంస్థ ప్రతినిధులు రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజువారీ ఆన్‌లైన్ ధరల మేరకు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి కందులు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ఆస్పరి, న్యూస్‌టుడే : వైకాపా నాయకుల అండతో అక్రమార్కులు కొండలను తవ్వేసి సంపదను దోచుకుంటున్నారని సీపీఎం జిల్లా నాయకుడు బాలకృష్ణ ఆరోపించారు. కైరుప్పల, దొడగొండ కొండలను ఆయన స్థానిక నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. నాయకులు నరసింహులు, రామాంజనేయులు, పెద్ద వీరభద్రి పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

అసెట్ రికవరీ బ్రాంచి, 5-8-356 నుండి 362, III అంతస్తు, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్- 500001, తెలంగాణ. ఫోన్ నెం.040-23206065
ఇ-మెయిల్: arbhyderabad@kvbmail.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్, **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన/హార్థిచేయబడిన** మరియు కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే సంభావిత స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి, **రుణగ్రహీత: 1. మెసర్స్ శ్రీ శ్రీ రామ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్స్ 1. శ్రీ పి.రవికుమార్ & 2. శ్రీమతి పి.సువర్చ,** సర్వే నెం.180, పార్వతపురం రోడ్, పార్వతపురం గ్రామం, ఆదోని, కర్నూలు-518301, ఆంధ్రప్రదేశ్, **పార్టనర్/గ్యారంటరు: 2. శ్రీ పి. రవికుమార్,** తండ్రి పోతుల రామంజనేయులు, ఇంటి నెం.HIG 33, APHB కాలనీ, ఆదోని-518301, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, **పార్టనర్/గ్యారంటరు: 3. శ్రీమతి పి.సువర్చ,** భర్త శ్రీ **పి. రవికుమార్,** ఇంటి నెం.HIG 33, APHB కాలనీ, ఆదోని, కర్నూలు జిల్లా-518309, ఆంధ్రప్రదేశ్, **గ్యారంటరు: 4.శ్రీమతి మంగమ్మ పోతుల,** భర్త పోతుల రామంజనేయులు, ఇంటి నెం.HIG 33, APHB కాలనీ, ఆదోని-518301, కర్నూలు